## నారింజ ప్రాజెక్టును పరిశీలించిన అధికారులు



**జహీరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో సోమవారం మండల పరిధిలోని నారింజ ప్రాజెక్టును ట్రైనీ కలెక్టర్ మనోజ్, అదనపు కలెక్టర్ మాధురి, ఆర్‌డిఓ ఎస్ రాజు, తహసీల్దార్ ఎస్ రవీందర్, నీటి పారుదల శాఖ ఈఈ, డీఈలు పరిశీలించారు. భారీగా కురుస్తున్న వర్షాలతో నారింజ ప్రాజెక్టు పొంగి ప్రవహిస్తుండటంతో నారింజ గేట్లు ఎత్తి కర్ణాటక వైపు వరద నీటిని వదిలేశారు. వరద పరిస్థితిని పరిశీలించిన అధికారులు ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని ట్రైనీ కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు అధికారులను ఆదేశించారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## నేడు తారా కళాశాలలో మెగా జాబ్‌మేళా

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:**

పట్టణంలోని తారా ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఈడిసి, ప్లేస్మెంట్ సెల్‌ల ఆధ్వర్యంలో ఎంఆర్ఎఫ్ వారి సహకారంతో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ తెలిపారు. ఎంఆర్ఎఫ్ కర్మాగారంలో 2వందల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, 2వందల ఉద్యోగాల కొరకు కళాశాలలో జాబ్ మేళను నిర్వహిస్తున్నారన్నారు.

2019 నుంచి 2024 మధ్య కాలంలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు (పురుషులు మాత్రమే) ఉద్యోగాలకు అర్హులన్నారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌ల, ఒ సెట్ జిరాక్స్ కాపీలు, 5 పాస్ పోర్టు ఫోటోలతో కళాశాలలో జరిగే జాబ్ మేళాకు హాజరై ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటర్వ్యూలో సెలక్ట్ అయిన అభ్యర్థులకు మొదటి సంవత్సరం 19వేలు, రెండవ సంవత్సరం 20వేలు, మూడవ సంవత్సరం 21వేలు స్టైప్ అండ్‌గా చెల్లించడం జరుగుతుందన్నారు.



ఏడుపాయల ఆలయం ముందు పరవళ్లు తొక్కుతున్న మంజీర

## వీడని వాన-అలుగు పారుతున్న చెరువులు

### -కూలిన 21 ఇళ్లు.. పరిశీలించిన ఆర్‌డిఓ

**పాపన్నపేట, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు ఆగకపోవడంతో ఆలుగులు పారుతుండగా ఇండ్లు నేలకూలుతున్నాయి. మంజీరా నదిలో వరదలు పరవళ్లు తొక్కుతుండటంతో ఘనపూరం ఆనకట్ట పొంగిపొర్లుతూ మండలంలోని ఏడుపాయల వనదుర్గామాత ఆలయం ముందు నుంచి వరదనీరు పరుగులు తీస్తుండటంతో తాత్కాలికంగా ఆలయాన్ని మూసేసి రాజగోపురలంలోనే భక్తులు అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోమవారం పొద్దంతా వర్షం కురిసింది. మండలంలోని ఆయా గ్రామాల్లో 21 ఇండ్లు కూలిపోయాయి. ఆర్డీఓ రరమేదేవి అన్నారంలో కూలిన ఇళ్లను పరిశీలించారు. మండలంలోని చెరువులు నిండి అలుగు పారుతున్నాయి. ప్రజలు వర్షాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, చెరువులు, వాగులు, వంకల వైపు వెళ్లవద్దని, విద్యుత్ స్థంబాలకు, చెట్లకు దూరంగా ఉండాలని ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ మండల ప్రజలకు సూచించారు.

## భారీ వర్షాలకు పొంగిపొర్లుతున్న హల్దీ ప్రాజెక్టు



పొంగిపొర్లుతున్న హల్దీ ప్రాజెక్టు

**వెల్దుర్తి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** ఉమ్మడి వెల్దుర్తి మండలంలోని హకీంపేట, కొప్పులపల్లి శివార్లలో గల హల్దీ ప్రాజెక్టులోకి గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలతో వరద నీరు రావడంతో పొంగిపొర్లుతుంది. మొన్నటి వరకు వర్షాలు లేక వెలవెలబోయిన హల్దీ ప్రాజెక్టు నేడు జలకళను సంతరించుకొని పొంగిపొర్లుతుండటంతో మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. హల్దీ ప్రాజెక్టుతో పాటు నూతనంగా నిర్మించిన చెక్ డ్యాంలు జలకళను సంతరించుకొని పొంగిపొర్లుతున్నాయి.

## అప్పాజిపల్లిలో కూలిన ఇల్లు



అప్పాజిపల్లిలో కూలి ఇంటిని పరిశీలిస్తున్న తహసీల్దార్ మల్లయ్య

**అల్లాదుర్గం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** మండలపరిధిలోని అప్పాజీపల్లిలో కురుస్తున్న భారీ వర్షాలకు నేలకూలిన ఇండ్లను సోమవారం తహసీల్దార్ మల్లయ్య పరిశీలించారు. ఈదురు గాలులు, భారీ వర్షాలు ఇల్లు కూలిపోయిన ఇండ్లను తహసీల్దార్ తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఇండ్లు కూలిపోయిన వారి వివరాలను సేకరించారు. మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, అందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ప్రజలు ఉండవద్దని, తాత్కాలికంగా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలని మండల ప్రజలకు తహసీల్దార్ సూచించారు.

## పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

### -పీస్ కమిటిలో కలెక్టర్, ఎస్పిల సూచన

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రానున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్‌నబి వేడుకలను జిల్లా ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని, మతసామరస్యానికి జిల్లా ప్రతీకగా నిలిచేలా పండగలను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా ఎస్పి సిహెచ్ రూపేష్ చెన్నూరిలు సూచించారు. సోమవారం సంగారెడ్డిలోని కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆయా మత సంఘాల నాయకులు, పోలీసు, రెవిన్యూ, విద్యుత్, నీటిపారుదల శాఖల అధికారులతో పీస్ కమిట సమావేశాన్ని నిర్వహించారు. ఈ నెల 7 నుంచి 11వ తారీఖు వరకు వినాయక చవితి ఉత్సవాలు, 17న మిలాద్ ఉన్‌నబీ వేడులను శాంతియుతంగా ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. వినాయక మండపాల ఏర్పాటుకు, వినాయక నిమర్జనాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుమతులపై వివరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆయా శాఖల అధికారులు, మత సంఘాల నాయకులు పాల్గొన్నారు.





పీస్ కమిటి సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీలు

## జాతీయ రహదారి, డ్రైనేజీ, విద్యుత్ పనులను

# పదిహేను రోజుల్లో పూర్తి చేయాలి

### రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త**

వచ్చే పదిహేను రోజుల్లో హుస్నాబాద్ పట్టణంలో జాతీయ రహదారి పనులతో పాటు డ్రైనేజీ, విద్యుత్ స్థంబాల పనులు పూర్తిచేయాలని రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో కురుస్తున్న భారీ వర్షాలపట్ల మున్సిపల్ అధికారులు కౌన్సిలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి పనుల ఆలస్యంపై అసహనం వ్యక్తం చేశారు. ఈ పనుల్లో వెంటనే విద్యుత్ స్థంబాలు తొలగించి వేగంగా విద్యుత్ పనులు పూర్తిచేయాలన్నారు. అవి పూర్తికాగానే డ్రైనేజీ, రహదారి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు. జాతీయ రహదారి పనుల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా పోలీస్ అధికారులు చూసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువ ఉందని, వైద్యశాఖ అధికారులు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. సమీక్ష సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీవో రాంమూర్తి,తో పాటు ఆయాశాఖల అధికా రులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**జనహృదయ నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి...**

జన హృదయనేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం ఆయన వర్థంతి సందర్భంగా హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర అభివృద్ధికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలకు అన్ని రకాలుగా అవకాశాలు ఇవ్వడానికి వారు చూపిన చొరవకు వారు ఇచ్చిన మార్గదర్శత్వానికి ఘన నివాళుల ర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి, పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, డిసిసి కార్యదర్శి చిత్తారి రవిందర్, కౌన్సిలర్లు చిత్తారి పద్మ, భూక్య సరోజన, వల్లపు రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.



మెడిబండ చెక్‌డ్యాం నిండి అలుగు పారుతున్న దృశ్యం

## నర్సాపూర్ మండలంలో నిండిన చెరువులు

### పారుతున్న అలుగులు

**నర్సాపూర్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నర్సాపూర్ మండలంలోని చెరువులు కుంటలు నిండిపోయి పొంగి పొర్లుతూ అలుగులు పారుతున్నాయి. నర్సాపూర్ మండల పరిధిలో సుమారు 40 చెరువులు నిండిపోయి అలుగులు పారుతూ జళకళ సంతరించుకుంది. ఈమేరకు మండల పరిధిలోని నత్నాయపల్లి గ్రామ కుంతన్‌చెరువు అలుగు పొంగి పారుతుంది. అలాగే కొండాపూర్ అడివీ ప్రాంతంలోని మెడిబండ చెక్ డ్యాం కు నీళ్ళు చేరి నిండి చెక్‌డ్యాం పారుతుంది. అంతేగాక మండల పరిధిలోని కాజీపేటలో మోతుగుకుంటకు బుంగలు పడ్డాయి దీంతో నిండిన కుంటలోని నీళ్ళని వృదాగా వెళ్లి పోతున్నాయి. ఈమేరకు నరగామ మాజీ సర్పంచ్ హేమలత మదన్‌మోహన్ అధ్వర్యంలో గ్రామస్తులు కలిసి వెళ్ళి బంగలు పడిన మోతుగ కుంటకు బుంగల్లో మట్టి తో నింపిన సంచులను బుంగలో అడుడకట్ట వేసి ఆట్టి బుంగను పూడ్చి వేయడం జరిగింది. ఈమోతుగ కుంట మనమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు నర్సాపూర్ మండలంలో ఈ వర్షాలకు పంటలకు ఎంత మాత్రం నష్టం కలుగకపోగా చెరువులు కుంటలు నిండినందున ఈ ప్రాంతంలోని రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## వరిగుంతం గ్రామ పంచాయతీని డీపీవో తనిఖీ

**కొల్చారం, సెప్టెంబర్2 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వరిగుంతం గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని, గ్రామ పరిసరాలను జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య సోమవారం పరిశీలించారు. గ్రామంలో పరిసరాల పరిశుభ్రత పాటించాలని, త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని, పారిశుద్ధ్య లోపం లేకుండా చూడాలని గ్రామ కార్యదర్శి శ్రీదేవిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీదేవి తదితరులు ఉన్నారు.

## వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**కొల్చారం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** జిల్లాలో కురుస్తున్న వర్షాలకు ప్రజల ఆరోగ్య క్షీణించే అవకాశాలు ఉన్నందున జిల్లా వైద్య యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు మంచి ఆరోగ్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీరామ్‌ను సోమవారం మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఆకుల పెంటయ్య, బహుజన జాగృతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జి. యోహాన్, టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి శేఖయ్య, బహుజన జాగృతి సమితి కార్యదర్శి కొల్పుల రత్నయ్య, జిల్లా నాయకులు ఆగని భూపాల్‌లు కలిసి విజ్ఞప్తి చేశారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే

**నర్సాపూర్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** రెండురోజలుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. వర్షంలో అవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దన్నారు. అంతేగాక విద్యుత్ స్థంబాలను ముట్టుకోకుండా దూరంగా ఉండాలని చెప్పారు. పంట పొలాల్లో రైతులు అతి జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. గాలి దుమారం, వర్షం వల్ల తెగిన కరెంటు తీగెలను ఎవ్వరు ముట్టుకోరాదని అన్నారు. అదేవిదంగా గ్రామాల్లో గాని పట్టణాల్లో గాని తెరిచి ఉన్న డ్రైనేజీ ల వద్దకు వెళ్ళ వద్దని జాగ్రత్తగా ఉండాలని ప్రనజలకు ఎమ్మెల్యే సునీతారెడ్డి సూచించారు.



చౌటకూరులో వర్షాలకు కూలిన ఇల్లు

## కూలిన ఇళ్లు... నేలకొరిగిన చెట్లు

**చౌటకూరు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మండల ప్రజలు ఆగంఆగం అవుతున్నారు. భారీ వర్షాలతో రోడ్లన్నీ జలమయం కావడం, చెరువులు, కుంటలు నిండుకుండలా తలపిస్తున్నాయి. ఈదురు గాలులకు పోచంపల్లి రోడ్ల పక్కలో ఉన్న చెట్లు కూలి రోడ్డుపై పడిపోవడంతో అటుగా ప్రయాణాలు ఆగిపోయాయి. ప్రయాణాలు ఆగిపోవడంతో గ్రామస్థులు రోడ్డుపై పడిపోయిన చెట్లను తొలగించి ప్రయాణాలను పునరుద్ధరించుకున్నారు. మండల కేంద్రంలో ఓ ఇల్లు పూర్తిగా నేలమట్టం కాగా పలు ఇండ్లు పాక్షికంగా కూలిపోయాయి. శిథిలావస్థ ఇండ్లలో తాత్కాలికంగా నివాసం ఉండకకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని మండల అధికారులు మండల ప్రజలకు సూచిస్తున్నారు.



పోచంపల్లి రహదారిపై అడ్డంగా నేలకొరిగిన చెట్లు





గడి పెద్దపూర్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన గ్రామస్తులు

## దాదాయపల్లిలో రెండు రోజులుగా

# విద్యుత్ సరాఫరా బంద్

### గడి పెద్దపూర్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన గ్రామస్తులు

**టేక్మాల్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :** మండల పరిధిలోని దాదాయపల్లిలో రెండు రోజులుగా విద్యుత్ సరాఫరా నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నామని అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ప్రత్యేకాధికారులెవ్వరు, విద్యుత్ అధికారులు పట్టించుకోక పోవడంతో అంధకారం నెల కొనడంతో పాటు మంచినీటి ఇబ్బందులు తీవ్రంగా ఎదురుకుంటున్నామన్నారు. సమస్యను ఎవరు పట్టించుకొక పొవడంతో గడిపెద్దపూర్ సబ్‌స్టేషన్‌ను గ్రామస్తులు ముట్టడించారు. గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామంలో పంచాయితీ కార్యదర్శి బదిలీల్లో వచ్చి చార్జ్ తీసుకున్నారు. అనంతరం ఇప్పటి వరకు విధుల్లోకి రాలేదన్నారు. మా గ్రామానికి హెల్పర్, లైన్‌మెన్ లేక పోవడంతో ఇలాంటి ఇబ్బందులు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. ఇక ప్రత్యేకాధికారి పత్తకే లేదన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను పట్టించుకున్న నాథుడే కరువైయ్యారని గ్రామస్తులు అంటున్నారు. గ్రామంలో రెండు రోజులుగా విద్యుత్ సరాఫరా లేక పోవడంతో సబ్ స్టేషన్ వద్దకు వచ్చామన్నారు. ఆ సమస్యలను పరిష్కరిస్తామని గ్రామస్తులకు హామి ఇచ్చారు. దీంతో గ్రామస్తుల ఆందోళన విరమించినట్లు వారు చెప్పారు.

**విద్యుత్ ఎఈ ఉదయ్‌భాస్కర్ వివరణ:**

టేక్మాల్ మండల ట్రాన్స్‌కో ఎఈ ఉదయ్‌భాస్కర్ దృష్టికి తీసుకెళ్లడంతో గ్రామంలో సమస్య ఉన్నది వాస్తవమేనని దాదాయపల్లి, కోరంపల్లి, తంపుర్ల గ్రామాల్లో హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఉన్న వారితో ఆయా గ్రామాల్లోనసమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు.

## ఫార్మసిటీ వద్దు.. మా భూములు లాక్కోవద్దు

### - రైతుల ఆందోళన.. అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు



రోడ్డుపై నిరసన తెలుపుతున్న ఫార్మసిటీ భూబాధితులు

**న్యాల్‌కల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** మండలంలోని డప్పూర్, వడ్డి, మల్గి గ్రామాల శివారులో ఫార్మసిటీ ఏర్పాటుకు తమ సారవంతమైన భూములు తీసుకోవద్దంటూ సోమవారం ఆయా గ్రామాల రైతులు ఆందోళనకు దిగారు. సోమవారం ట్రైనీ కలెక్టర్ మనోజ్, అదనపు కలెక్టర్ మాధురి, ఆర్‌డిఓ రాజులు కర్మాగారానికి భూములను పరిశీలించేందుకు వస్తున్నట్లు తెలుసుకున్న రైతులు అధికారులు అటువైపుగా రాకుండా రోడ్డుపై అడ్డుకున్నారు. మా భూములు ఇవ్వమంటూ అధికారులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, జహీరాబాద్ డిఎస్‌పి, తహసీల్దార్ భూపాల్, డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పెన్షన్ విద్రోహ దినం.....

## ఉద్యోగ సంఘాల నిరసన ప్రదర్శన

**నర్సాపూర్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:**

పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకొని ఉద్యోగ సంఘాల జేఏసి అధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని పిలుపులో బాగంగా నర్సాపూర్ డివిజన్ కేంద్రంలో మండల వనరుల కేంద్రం వద్ద ఉద్యోగ సంఘాల జేఏసి అధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఈ నిరసన ప్రదర్శన మండల వనరుల కేంద్రం నుండి నర్సాపూర్‌చౌరస్తా వరకు కొనసాగింది. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మెదక్ జిల్లా అద్యక్షులు శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ2004 నుంచి అమలువుతున్న నూతన పెన్షన్ వల్ల ఉద్యోగుల కుటుంబాలు ఆర్థిక భద్రత లేకుండా పోయిందన్నారు. సర్వీస్ మొత్తం ప్రభుత్వ సేవలు అందించిన ఉద్యోగ ఉపాధ్యాయుల నూతన పెన్షన్ వల్ల అవస్థలు పడుతున్నారని అన్నారు. చాలీ చాలని పెన్షన్ అందించే విదానాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. కేవలం 5 సంవత్సకాలు సేవలం దించిన ప్రజా ప్రతినిధులకు పాత పెన్షన్ విదానం అమలువుతుందని కాగా 30, నుంచి 40 సంవత్సరాలు ప్రభుత్వానికిసేవలందిస్తున్న ఉద్యోగికి మాత్రం పెన్సన్ భరోసా లేదన్నారు. కార్పొరేట్ కు మేలు చేసే ఈ పెన్షన్ విదానాన్ని రద్దు చేయాలని పోరాటాలు చేస్తుంటే ప్రభుత్వం యుపిఎస్ పేరుతో కొత్త పథకాన్ని తీసుకొచ్చిందని ఈ పథకం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులకు ఒరిగేదేమిలేదన్నారు. ఈ మేరకు ప్రభుత్వం వెంటనే నూతన పెన్షన్ విదానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విదానాన్ని పున:రుద్ధరించాలని ఆయన డమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాకియా, ఎస్‌కె, నాగుల్‌మీరా, రమేశ్‌రాజు, శివకుమార్, అప్పలనాయుడు , బాస్కర్, శ్రీహరి. పెంటయ్య, నరేందర్, శ్రీహరి, కృష్ణ, శ్రీనివాస్‌రావు, కళారాములు, వసురాం, యోగి, ముకుందరావు, అవతారం, సత్యనారాయణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



నిరసనలు తెలియజేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జేఏసి నాయకులు తదితరులు

# అధిక వర్షాలకు ప్రజలను అప్రమత్తం చేయాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:**

అధిక వర్షాల కారణంగా ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. ప్రజలు ఎవరూ అధైర్యపడవద్దని, జిల్లా యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉందని తెలిపారు. సోమవారం మెదక్ మండలంలోని తిమ్మానగర్, రాయిన్‌పూర్, మల్కాపూర్ గ్రామాల్లో, హవేళి ఘనపూర్ మండల కేంద్రంలో వర్షం కారణంగా ధ్వంసమైన రోడ్లను, పంటలు, కాలువలు, చెరువులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల మేరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నారని, క్షేత్రస్థాయిలో ఎలాంటి పిరిస్థితులు ఎదురైనా సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. సంఘటనలు జరిగిన తరువాత మేల్కొనేకంటే ముందే ఆ సమస్యను గుర్తించినట్లయితే తద్వారా పరిష్కారం సులభతరం అవుతుందని చెప్పారు. జిల్లాలో 396 చెరువులు పూర్తిగా నీటితో నిండిపోయినవని, ఏ సమయంలో నైనా బ్రీచ్ అయ్యే అవకశాలు ఉన్నాయని, ఇరిగేషన్ అధికారులు జిల్లాలో చెరువులు మండలాల వారీగా లీస్ట్ తయారు చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేయాలని, అటువంటి లీస్టును మండలాల్లో ఎంపీడీవో, ఎంఆర్‌వోలకు అందజేయడం జరుగుతుందని, తద్వారా చర్యలు తీసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ తహశీల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వరద ధాటికి తెగిపోయిన మల్కాపూర్ రోడ్డును పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

## అంబురామన్న ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

### మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఎస్.నారాయన్‌రెడ్డి



ఎస్.నారాయన్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటి సభ్యులు

**పెద్దేముల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** అంబురామేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోటపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం తట్టేపల్లి అంబురామన్న జాతర ఉత్సవాలలో పాల్గొన్న ఆయనకు ఆలయ కమిటి చైర్మెన్ వెంకటేశం, జనరల్ సెక్రటరి అంజయ్య, కమిటి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ తట్టేపల్లి అంబురామన్న జాతరకు విచ్చేసి స్వామివారిని దర్శించిన భక్తులకు శుబాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగియుండాలని, సమాజసేవలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొండపురం గోపాల్, మాజీ సర్పంచ్‌లు శివరాం, బాబుసింగ్, సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, క్రిష్ణరెడ్డి, జగన్, లక్ష్మన్, డీలర్ అంజయ్య,నర్సిములు, హన్మంతు, సంజీవ్, అనిల్ రాథోడ్,అంజయ్య,సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్‌లో భారీ వర్షం కూలిన ఇల్లు

### బాధితులకు నిత్యావసర సరుకులు ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల కేంద్రంలో వెల్జాల్ గ్రామంలో కుసిని భారీ వర్షానికి ఎస్సీ కాలనీలోని యాస చెన్నయ్య ఇల్లు కూలీపోయింది. మరో నాలుగు ఇండ్లు శిథిలావస్థలో ఉండడంతో ప్రత్యాం న్యాయంగా కక్కొక్క కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాధితులకు 25 కేజీల బియ్యం నిత్యావసర సరుకులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఒకొక్క కుటుంబానికి 1,000 వేయి రూపాయల చొప్పున బాధితులకు జడ్పి కో ఆప్షన్ సభ్యుడు మాజీ బూర్ రెహమాన్ పిఏసిఎస్ చైర్మన్‌కూన రవికుమార్ ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కున శ్రీను విజయ్ కుమార్ శ్రీకాంత్ శేఖర్ చెన్నయ్య సాయి తదితరులు పాల్గొనా న్నరు.

## వర్ష బీభత్సానికి కూలీన ఇల్లు



ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితులు



**చౌడపూర్ సెప్టెంబర్ 2,ప్రభాతవార్త :** రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల దాటికి వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల పరిధిలోగల కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల లాలు అనే వ్యక్తి యొక్క ఇల్లు కూలీపోయింది.లాలుతో పాటు అతని భార్య(గర్భిణి) ,వృద్ధురాలు అయిన తల్లి, కూతురుతో పాటు ఏడుగురు నివసించేవారు... అదృష్టవశాత్తు ప్రాణ నష్టం జరగలేదు.ఉన్న చిన్న ఇల్లు కూలీపోవడంతో లాలు కుటుంబం సభ్యులు రోడ్డున పడ్డారు.చిన్న ప్రైవేటు ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ జీవనం సాగిస్తున్న లాలు కుటుంబానికి భారీ వర్షాలతో ఆస్తి నష్టం జరిగింది.నిరాశ్రయులైన బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించాలని లాలు కుటుంబ సభ్యులు ,గ్రామస్తులు,అధికారులను వేడుకుంటున్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి గల్లంతు

### 24 గంటలు గడిసినా లభ్యం కాని ఆచూకీ

**బెజ్జంకి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** చేపల వేటకు వెళ్లిన వ్యక్తి గల్లంతైన సంఘటన ఆదివారం సాయ ంత్రం మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే తోటపల్లి గ్రామానికి చెందిన సందె లక్ష్మన్(50) వృత్తి రిత్య చేపలు పట్టుకుని జీవిస్తారు.అయితే రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి తోటపల్లి చెరువులో మత్తడి దూకుతుండ డంతో ఆదివారం మద్యాహ్నం చేపలుపట్టేందుకు వెళ్లి సాయంత్రం చీకటైనా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆరా తీయగా చెరువు రెండవ మత్తడి వద్ద సైకిల్ మాత్రమే ఉండడంతో వెతకడం ప్రారంభించారు.అక్కడ వ్యక్తిని చూసిన కొంత మంది చేపలు పడుతూ కాలువలో పడిపోయాడని చెప్పడంతో వెంటనే కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందిం చారు. ఆర్డీవో రాంమూర్తి,సిఐ శ్రీనివాస్,ఎస్ఐ కృష్ణారెడ్డి,ఎమ్మార్వో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడివో ప్రవీణ్‌లు రెస్క్యూ టీంతో వెతకం ప్రారంభించారు. సోమరవారం సాయంత్రం అయినా గల్లంతైన వ్యక్తిం ఆచూకీ దొరకక పోవడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

**సహాయక చర్యలు పర్యవేక్షించిన ఎమ్మెల్యే...**

వ్యక్తి గల్లంతైన సమాచారం తెలుసుకున్న మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్‌రావులు సహాయక చర్యలను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 24 గంటలవుతున్నా వ్యక్తి ఆచూకి దొరకకపోవడం విచార కరమన్నారు.

## దుబాయ్ నుండి మృతదేహం తెప్పించాలని

### ఎంపి రఘునందన్‌రావుకు వినతి

**మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తిమ్మక్కపల్లి గ్రామానికి చెందిన రాట్ల సూర్య అనే వ్యక్తి ఆగస్టు 6వ తేదీన దుబాయ్‌కి బ్రతుకు దెరువు గురించి వెళ్లడం జరిగింది. ఇతను నాలుగు రోజుల క్రితం మరణించాడని వార్త ఏజెంట్ ద్వారా తెలిసింది. ఇతన మృతదేహాన్ని దుబాయ్ నుండి స్వస్థలానికి తెప్పించడానికి మెదక్ ఎంపీ రఘునందన్‌రావుతో చర్చించడం జరిగింది. వారు స్పందిస్తూ మృతదేహాన్ని త్వరలోనే తెప్పిస్తామని చెప్పి భారత రాయబార సంస్థతో మాట్లాడటం జరిగింది. ఆ కుటుంబానికి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, స్థానిక మాజీ సర్పంచి ఎలక్షన్‌రెడ్డి, తండా వాసులు ఉన్నారు.

# అంబురామన్న జాతరకు పోటెత్తిన భక్తజనం

## శివనామ స్మరణతో మారుమోగిన ఆలయ పరిసరాలు



అంబురామేశ్వరుడికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

**పెద్దేముల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లి అంబురామన్న జాతరకు భక్తులు పోటెత్తారు. శ్రావణమాసం చివరి సోమవారం నిర్వహించిన అంబురామన్న జాతరకు నలు మూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు నెల రోజుల పాటు చేపట్టిన దీక్షలను స్వామి దర్శనానంతరం విరమించారు. శివనామ స్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. అటవీ ప్రాంతంలో వెలసిన అంబురామన్నను దర్శించడానికి భక్తులు ఆయా జిల్లాల నుంచి అధిక సంఖ్యలో రావడంతో పరిసరాలు కిక్కిరిసిపోయాయి. హర హర మహదేవ శంభో శంకర అంటు స్వామి వారిని వేడుకుంటు మొక్కులు చెల్లించుకున్నారు. ఏలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు మంచినీటి వసతి, భోజనాలు, పార్కింగ్ తదితర వసతులు కల్పించినట్లు ఆలయ కమిటి చైర్మెన్ వెంకటేశం, ప్రదానకార్యదర్శి అంజయ్య, కమిటి సభ్యులు తెలిపారు.

**అంబురామన్న దర్శనంతో జన్మ పావనమైంది: ఎమ్మెల్యే**

పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లి అటవీ ప్రాంతలో కొలువై ఉన్న అంబురామన్నను దర్శిం చడం తో తన జన్మ పావనమైందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శ్రావ ణమాసం చివరి సోమవారంను పురస్కరించుకొని నిర్వహించిన అంబురామన్న జాతర ఉత్సవాలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరు దైవచింతన కలిగియుండాలని అన్నారు. అంబురామన్న కరుణా, కటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే వెంట మాజీ జడ్‌పిటిసి ధారాసింగ్, మార్కెట్ కమిటి చైర్మెన్ బాల్‌రెడ్డి, మాజీ యంపిటిసి శంకర్, కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గోపాల్,హన్మంతు, డీలర్ అంజయ్య,సంజీవ్, నర్సిములు, జగన్, లక్ష్మన్ తదితరులు ఉన్నారు.



జాతర వద్ద భక్తుల కోలహలం



శామీర్‌పేటలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద స్వర్గీయ మాజీ సిఎం వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగ విగ్రహానికి పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన దృశ్యం

## మాజీ సిఎం వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయం

**శామీర్‌పేట, సెప్టెంబరు 2, ప్రభాతవార్త**

ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుంకి రమేశ్‌లు పేర్కొన్నారు. సోమవారం శామీర్‌పేటలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైఎస్ఆర్ వర్ధంతిని పురస్కరించుకుని విగ్రహానికి వారితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ గతంలో వైఎస్ఆర్ హాయంలో పేదలకు విద్య,వైద్యం, ఇందిరమ్మ ఇళ్లు పలు సంక్షేమ పథకాలు ప్రజలకు అందినట్లు తెలిపారు. రైతాంగంకు ప్రాధాన్యత ఇచ్చారని వారు అన్నారు. గతంలోనూ, ప్రస్తుతం కూడ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పేదలకు, రైతాంగానికి న్యాయం జరిగిందని, ఇక జరుగుతుందని అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి తుంకి రమేశ్‌లు అన్నారు. వైఎస్ఆర్ ఆశయ సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగుతుందని వారు అన్నారు. వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయమని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల కాంగ్రెస్ నాయకులు ఎం.మహేందర్‌యాదవ్, వి.అశోక్, కె.కృష్ణారెడ్డి, ఎస్.అశోక్‌రెడ్డి, వి.నర్సింహ్మారెడ్డి, ఎల మల్లేశ్, ఎం.అంజనేయులు, బిక్షపతి, భాస్కర్‌గౌడ్, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శివనామ స్మరణతో మారుమోగిన వెండికొండ

### స్వామివారిని దర్శించుకున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కార్తీక్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

### పెద్దఎత్తున అన్నదానం చేపట్టిన ఉత్సవ కమిటీ

**శంషాబాద్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** శంషాబాద్ ప్రజల ఇలవేల్పు ఆరాధ్య దైవం శ్రీ వెండికొండ సిద్దేశ్వరస్వామి ఆలయం శివనామస్మరణతో మారుమోగింది. శంభో శంకర మహాదేవ అంటూ భక్తులు చేసిన నినాదాలతో



వెండికొండ ప్రాంతం భక్తి పారవశ్యంతో మునిగి తేలింది. శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో స్వామివారి దర్శనం కోసం భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. శంషాబాద్ వర్తక సంఘం దాదాపు గత 70 సంవత్సరాలుగా స్వామివారికి శ్రావణమాసం చివరి వారంలో జాతరను జరపడం ఆనవాయితీగా వస్తున్నది. శనివారం స్వామివారి ఉత్సహ విగ్రహాల ఊరేగింపు ఆది, సోమవారాల్లో పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఆనాదిగా వస్తున్నది. దేవాలయం దేవాదాయ శాఖ ఆదీనంలో ఉన్నప్పటికీ వర్తక సంఘం జాతర నిర్వాహక సంఘం ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహిస్తూ ఉంటారు. స్వామివారికి అభిషేకాలు అమృత స్నానం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం శివపార్వతుల కళ్యాణాన్ని కనుల పండువంగా నిర్వహిస్తారు. ఇక్కడికి వచ్చే భక్తులకు ఆదిసోమవారాల్లో పంచపక్షపరమాన్నాలతో భోజనాలను వడ్డిస్తారు. చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మైలార్దేవ్‌పల్లి కార్పోరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. వెండికొండ సిద్దేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు మడపతి నరేందర్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు చేశారు.

## పాలమాకుల పాఠశాల విద్యార్థులకు అండగా ఉంటాం : కందకట్ల సిద్దురెడ్డి



**శంషాబాద్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** శంషాబాద్ మండలంలోని పాలమాకుల కస్తూర్బా గురుకుల పాఠశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చడానికి ప్రముఖ సంఘ సేవకుడు కందకట్ల సిద్దురెడ్డి ముందుకు వచ్చాడు. సోమవారం శంషాబాద్ ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రెడ్డి ప్రముఖ సినీ నటుడు బొద్దం ఇ ంద్రసేన కోడి గంటి ప్రశాంత్‌రెడ్డితో కలిసి ఆయన పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో ఉంటున్న బాలికలకు బాత్రూంల సమస్య ఉన్నట్లు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వీటితోపాటు తాగునీరు సమస్య కూడా ఉన్నట్లు తెలిపారు. ఈ సమస్యలను శాశ్వతంగా దూరం చేసేందుకు గాను అవసరమైన బాత్రూంలను నిర్మించడానికి ఆయన సంసిద్ధత వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యార్థులు శుద్ధమైన మంచినీటిని తాగేందుకు వీలుగా ఫిల్టర్ ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

## కాలిన ట్రాన్స్‌ఫార్మర్..కొత్తది ఏర్పాటు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ కుమ్మరిబస్తీ ధర్మశాల వద్ద భారీ వర్షానికి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు 100 కెవి కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించారు. వర్షంతో కుమ్మరిబస్తీలో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి 24 గంటల పాటు కరెంట్ లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ విద్యుత్ ఏఈ సతీష్‌కుమార్‌తో మాట్లాడి కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను క్రేన్ సహాయంతో ఏర్పాటు చేయించారు. స్థానిక నాయకులతో కలసి ఆమె పనులను పర్యవేక్షించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడంతో స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఏఈ సతీష్‌కుమార్, కౌన్సిలర్ కడుపాల్ల మల్లేశ్, సహకార సంఘం మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు పసులాది చంద్రశేఖర్‌గుప్త, నాయకులు మారం లక్ష్మారెడ్డి, రాజు, సురేష్, లైన్ మెన్ ప్రతాపరెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో అభిషేకం

**గుమ్మడిదల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం బొంత పల్లి గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో స్వామివారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వామి వారిని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కాట శ్రీనివాస్‌గౌడ్, సతీమణి, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కాటా సుధాశ్రీనివాస్‌గౌడ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు వేద మంత్రోచ్ఛరణలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందజేసి వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగరావు, పీసీసీ కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, జిన్నారం తాజా మాజీ ఎంపీపీ రవీందం గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగేంద్రగౌడ్, గోవర్ధన్‌గౌడ్, మూడు చింతల నరేందర్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు మద్ది వీరారెడ్డి, జిన్నారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, నందిగామా తాజా మాజీ సర్పంచి శివానందం, కానుకుంట తాజా మాజీ సర్పంచి బేకు నీలమ్మ, తాజా మాజీ ఎంపీటీసీ జానాబాయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పడమటి మహిపాల్‌రెడ్డి, తులసీదాస్, గారాల మల్లేష్, ఆకుల ఆంజనేయులు, కొత్తపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ అందించిన సేవలు చిరస్మరణీయం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అ న్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతిని నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి చైర్‌పర్సన్‌తో పాటు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాళ వేసి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులు అర్పించారు. చైర్‌పర్సన్ పావని మాట్లాడుతూ వైఎస్ఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. రాజీవ్‌ఆరోగ్యశ్రీ, విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్ల పథకం, రాజీవ్‌గృహకల్ప ఇళ్లు తదితర సంక్షేమ పథకాలను అమలు చేసి పేద ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయన ఆశయాల సాధనకు అనుగుణంగా కాంగ్రెస్ కార్యకర్తలు పేదలకు అండగా ఉంటూ సేవలు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో మునిపల్ అధ్యక్షులు ముత్యాలుయాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిల్కూరి మచ్చేందర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు కొరుబోతు నాగరాజు, బొక్క ప్రభాకర్‌రెడ్డి, డీసీసి కార్యదర్శి ఉలి లలంజనేయులు, మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేశ్, మాజీ ఉపసర్పంచ్ రాజబోయిన యాదగిరియాదవ్, మాజీ వార్డుసభ్యులు మామిండ్ల చిత్తారియాదవ్, రహిముద్దీన్, మీసాల సుధాకర్‌రావు, మైనారిటీసెల్ జిల్లా కార్యదరి ్శ ఎంఏ.రహమాన్, మున్సిపల్ అధ్యక్షులు ఫారూఖ్, సేవాదళ్ అధ్యక్షులు రాజారత్నం, మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల బొక్క సంజీవరెడ్డి, నాయకులు కట్కూరి నర్సింగరావు, కందకట్ల మాధవరెడ్డి, బొక్క సత్తిరెడ్డి, శివ, బాలయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఘణాపూర్‌లో వైఆర్ఎస్ వర్ధంతి...**

ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్‌లో సోమవారం దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతిని నిర్వహించారు. పవర్‌గ్రిడ్ సమీపంలోని వైఎస్ఆర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మేడ్చల్‌బ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్‌తో పాటు కాంగ్రెస్‌పార్టీ నాయకులు వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. వైఎస్ఆర్ అందించిన సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతోమేలు చేశాయని మహేశ్‌గౌడ్ కొనియాడారు. మాజీసర్పంచులు వేముల మమతగౌడ్, నానావత్ రూప్‌సింగ్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు గుర్జకుంట నర్సింహ్మా, నానవత్ సురేశ్, వేముల శంకర్‌గౌడ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి నానవత్ శివాజీనాయక్, నాయకులు వేముల పరమేశ్‌గౌడ్, తాటికొండ మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్ టౌన్‌లో కబ్జాలను తొలగిస్తాం

### -ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు టౌన్ సెప్టెంబర్2,ప్రభాతవార్త :** తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో కుంటలు,వాగులు చెరువులు అలుగులు పారుతున్నాయని ముంపు ప్రాంతాల్లో ఉండే వారు జాగ్రత్తగా ఉండాలని ఎవరికైనా అత్యవసరంగా అధికారులను సంప్రదిస్తే పునరావాసం ఏర్పాటు చేస్తారని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం తాండూరు మున్సిపల్ పరిధిలో చాలా వరకు లోతట్టు ప్రాంతాలు జలమయం అవ్వడంతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తడంతో కాలనీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పలు ప్రాంతాల్లో నాళాలు కబ్జాకు గురి అవ్వడంతో సమస్య తీవ్రంగా అయిందని కబ్జాలకు గురైనా ప్రాంతాలను రక్షించడానికి డిజాస్టర్ మేనేజ్మెంట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు.అలాగే నూతనంగా ఏర్పాటు అయిన కాలనీలకు డ్రైనేజీ రోడ్లు అవసరం ఉందని త్వరలోనే అన్ని కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తాండూరు మున్సిపల్‌ను పూర్తి స్థాయిలో డిపిఆర్‌ను తయారు చేయడం జరిగిందని దానిరి అనుకూలంగా తాండూరు మున్సిపల్‌ను అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ,నీటి పారుదల శాఖ,విద్యుత్ శాఖ ,ఆర్‌అండ్‌బి,రెవెన్యూ పోలీస్ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీని కలిసిన హింధూ ఉత్సవ సమితి సభ్యులు

**తాండూరు టౌన్ సెప్టెంబర్2,ప్రభాతవార్త :** హింధూ ఉత్సవ కేంద్ర సమితి నూతన కార్యవర్గం సభ్యులు సోమవారం మాజీ మంత్రి,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ....హింధూ ఉత్సవ కేంద్ర సమితికి గతంలో రెండు ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని ఆ స్థలంలో ప్రహరీ గోడ నిర్మాణానికి 25 లక్షల రూపాయలు ఎమ్మెల్సీ ఫండ్ ద్వారా అందిస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తాటికొండ స్వప్న పరిమల్,హింధూ విశ్వ కేంద్ర సమితి కార్యదర్శి పట్లోళ్ల నరసింహులు,కోశాధికారి తర్లపల్లి భాను కుమార్,ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్,ఉత్సవ సమితి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## పాడైపోయిన రోడ్డు రాకపోకలు బంద్



**తలకొండపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండలంలోని చన్నారం గ్రామం నుంచి వెళ్లే విటాయిపల్లి రోడ్డు వర్షందాటికి గుంతల మయంగా వరదనీరుతో కొట్టుకుపోయింది. దీంతో చెన్నారం గ్రామ ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగినట్లు గ్రామస్తులు భాస్కర్‌రెడ్డి ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ నాయక్ చందు నాయక్ శంకర్ మహేష్ శీను గణేష్‌లుతెలిపారు. నడిరోడ్డుపై వరినాట్లు వేసిన నిరసన తెలిపారు. తమ రోడ్డుకు వెంటనే మరమ్మతులు పూర్తిచేసి రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వప న్న భాస్కర్‌రెడ్డి ఆమనగలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ నాయక్ శంకర్ చందు శీను గణేష్ ఉన్నారు.

## అండగా ఉండడం మా భాధ్యత



గుర్రంపల్లి గ్రామంలో ఇళ్లు కూలిపోయిన వారికి నిత్యవసర సరుకులు అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 02,(ప్రభాతవార్త):** వర్షాలకు దెబ్బతిన్న ఇళ్ల వారికి అండగ ఉండడం తమ బాధ్యతతని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాల మేరకు మండలంలోని ఆయా గ్రామాల్లో వర్షానికి కూలిపోయిన ఇళ్ల యజమానులను కలిసి ఆర్థిక సహాయం, నత్యవసరసరుకులను ఆయన అందజేశారు.. మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన ఇద్దరి ఇళ్లు కూలిపోయినట్లు ఆయన తెలిపారు. అలాగె గుర్రంపల్లిలో రుండు, గుంజల్ పహాడ్‌లో నాలుగు, జాకారంలో నాలుగు, వీరన్నపేటలో రెండు, చింటకుంటతాండలో ఒక్కటి, ఎల్కగూడ గ్రామంలో ముగ్గురి ఇళ్లు కూలిపోయినట్లు ఆయన పెర్కొన్నారు. ఇళ్లు కూలిపోయిన వారికి పదివేల ఆర్థిక సహాయంతో పాటు నిత్యవసరసరుకులు అందజేనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రవి, ఆంజనేయులు, వేణుగోపాల్, అన్వర్, ఖలీల్, భాస్కర్, బీమ్‌రాజు, బాలు, సుమంత్, శ్రీను, రజిత, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలి



గుర్రంపల్లి గ్రామంలో పర్యటిస్తున్న ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 02,(ప్రభాతవార్త):** ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగ ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని అందువల్లన గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుదనయ పనులు చేపట్టాలని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గుర్రంపల్లి గ్రామంలో చేపట్టిన పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. గ్రామంలో గల నీటి గుంటలలో అయిల్ బాల్స్ వేయాలని సూచించారు. మంచినీటి ట్యాంకును క్లోరినేషన్ చేయాలని తెలిపారు. అలాగె గ్రామంలో గల అన్ని మురుగు కాలువలను శుబ్రపరచాలని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ హన్మంత్‌రెడ్డితో పాటు పంచాయితీ కార్యదర్శి పాల్గొన్నారు.

## పరమేశ్వరుణి అనుగ్రహం అందరిపై ఉంటుంది

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 02,(ప్రభాతవార్త):** పరమేశ్వరుణి అనుగ్రహం ప్రజలందరిపై ఉంటుందని కొల్లూరు ఫిఠాధిపతి నందీశ్వరస్వామి అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని శ్రీ నీలకంఠస్వామి దేవాలయంలో శ్రావనమాస వారోత్సవాల్లో భాగంగ నిర్వహించిన చివరి సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగ స్వామి వారి పల్లకి సేవ, ఊరెగింపు కార్యక్రమాలను ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ అడుగుజాడల్లోనే రేవంత్‌రెడ్డి

**-డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి**



వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న తూంకుంట నర్సారెడ్డి, తదితరులు

**గజ్వేల్/గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అడుగుజాడల్లోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. సోమవారం వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా ప్రజ్ఞాపూర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత రేవంత్‌రెడ్డిదే అన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్నదాతల మన్ననలు పొందుతున్నట్లు తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి అమలు చేస్తామని సిఎం రేవంత్‌రెడ్డి హామీల అమలుకు కట్టుబడిఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం పేద ప్రజల దరి చేరేలా కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఏఎంసి చైర్మన్ నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు గంగిశెట్టి రాజు, కొనమైన కన్నాయాదవ్, సత్యం, గుండు లక్ష్మణ్, శివులు, పెర్క నాగరాజు, సుభాష్ చంద్రబోస్, తంజుముల్ మజీద్ కమిటీ చైర్మన్ మతీన్, విజయలక్ష్మి, సత్యనారా యణ, లక్ష్మారెడ్డి, మాజీ కో-ఆప్షన్‌సభ్యుడు ఎండి.షరీఫ్, శ్రీనివాస్, బలరాం, సుల్తాన్, జహీర్, వాహెద్, మల్లా రెడ్డి, జగ్గయ్యగారి శేఖర్, రఘుపతి, ఏఎంసి నూతన పాలకవర్గ సభ్యులు తదితరులు ఉన్నారు.

### కష్టపడ్డ పార్టీ కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలి

**-పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు**

గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ విషయంలో అధిష్టానంకు కట్టుబడి ఉంటామని, అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా అధిష్టానంతో కలిసి పనిచేస్తామని రాష్ట్ర పిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు, రాష్ట్ర పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి అన్నారు. సోమవారం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మాకు సైతం పార్టీలో సముచిత స్థానం కల్పించాలని, పార్టీ కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేశారని, వారిని పార్టీ గుర్తించాలన్నారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం పనిచేశారన్నారు. 108ను ప్రవేశపెట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తనదైన పేరు తెచ్చుకున్న ఘనత వైఎస్ఆర్‌కే దక్కిందన్నారు. 50 సంవత్సరాలు నిలిచిపోయే విధంగా సంక్షేమ పథకాలను అమలు చేశారని, ఫీజు రీయింబర్స్ మెంట్‌తో విద్యార్థులకు భవిష్యత్ కల్పించారన్నారు. రేవంత్ రెడ్డి వైఎస్ఆర్ బాటలోనే నడుస్తున్నారని, ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలనే రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నారని, గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధి రేవంత్‌రెడ్డి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భానుప్రకాష్‌రావు, క్యాసారం బాబా, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.



భారీ వర్షాలకు పొంగిపొర్లుతున్న నర్సాపూర్ పందివాగు

## పొంగిపొర్లుతున్న నర్సాపూర్ పందివాగు

**నర్సాపూర్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నర్సాపూర్ అటవీ ప్రాంతంలోగల పందివాగు పొంగి పారుతుంది. దీంతో ప్రజలు వర్షాన్ని లెక్కచేయకుండా పందివాగు పారుతున్న దృశ్యాన్ని తిలకించడానికి బారులు తీరారు. ఈ పందివాగు నిండినచో నర్సాపూర్ రాయరావు చెరువు నిండుతుందని పట్టణ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాయరావు చెరువు పూర్తిగా నిండితే నర్సాపూర్ రాయరావు చెరువు కిందవున్న ఆయకట్టు భూములలో రెండు పంటలు పండుతాయని ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎడతెరిపి లేకుండా కురుపస్తున్న వర్షం కు పలు రకాలుగా ప్రజలు అవస్థలు పడుతున్నా రైతులకు మాత్రం ఎంతో మేలు చేస్తుందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది ఈ మేరకు నర్సాపూర్ పందివాగు పారడాన్ని చూడటానికి పట్టణ ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ఈవర్షంలో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సైతం సూచిస్తున్నారు.

## భారీ వర్షాలకు కూలిన ఇళ్లు

**ప్రభాతవార్త ప్రతినిధి సిద్దిపేట:**



కూలిన ఇళ్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జీ హరివృష్ణ ఆదేశాల మేరకు సోమవారం సిద్దిపేట నియోజకవర్గ నారాయణరావుపేట మండలంలో జక్కాపూర్, కోదండరావుపల్లి గ్రామాల్లో భారీ వర్షాలకు కూలిన ఇండ్లను సిద్దిపేట మహిళ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, డీసీసీ ప్రధాన కార్యదర్శి రాజవీర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాలీముద్దీన్, మంద పాండులతో కలసి సందర్శించారు. కూలిపోయిన ఇళ్లకు నష్టపరిహారం ఇవ్వలని జిల్లా అధికారులను కోరారు. అర్హులకు రెండు పడకల ఇళ్లను మంజూరి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కొంగ సాంబమూర్తి, కొత్త మహిపాల్ రెడ్డి, ఎర్ర మహేందర్, జనార్దన్ రెడ్డి, దుర్గ ప్రసాద్, అజమాత్, వనజ, సంతోషి, ప్రవీణ్, కవిత, శారద తదితరులు పాల్గొన్నారు.

## కూలిన ఇళ్లను పరిశీలించిన బిఆర్ఎస్ నేతలు



కూలిన ఇల్లును పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు

**కొల్చారం, సెప్టెంబర్2 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామానికి చెందిన గుడ్డోళ్ల మల్లవ్వ ఇల్లు భారీ వర్షాలకు పూర్తిగా కూలిపోయింది. బాధితురాలికి నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని, అలాగే కొత్త ఇల్లు మంజూరు చేయాలని బీఆర్ఎస్ నేత ఆంజనేయులు కోరారు.

## మండలంలో పాక్షికంగా కూలిన 12 ఇళ్లు



భారీ వర్షాలకు కూలిన ఇళ్లను పరిశీలిస్తున్న తహశీల్దార్ కృష్ణ

**వెల్దుర్తి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు మండలంలో 12 ఇళ్లు పాక్షికంగా కూలాయని తహశీల్దార్ కృష్ణ, ఆర్ఐ జయభారత్‌రెడ్డిలు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో వర్షానికి కూలిన ఇళ్లను వారు పరిశీలించారు. 12 ఇళ్లు పాక్షికంగా కూలాయని వారు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పాత ఇళ్లల్లో ఉండవద్దని వారు సూచించారు.

## కురిసిన వర్షానికి నిలిచిన నీరు



శివ్వంపేటలో రోడ్డు ప్రక్కన నిలిచిని వర్షపు నీరు

**శివ్వంపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఏదుల్లాపూర్ గ్రామ చెరువు అలుగు పారుతుంది. మండల కేంద్రమైన వివ్వంపేటలో నర్సాపూర్-తూప్రాన్ ప్రధాన రహదారి ప్రక్కన ఎస్టీ హాస్టల్‌కు వెళ్లే దారిలో కురిసన వర్షానికి నీరు నిలిచింది. నీరు ఎటూ వెళ్లేందుకు డ్రైనేజీ లేకపోవడంతో కురిసిన వర్షపు నీరు అక్కడే నిలిచిపోయింది.

### 4న ఉచితంగా 10 వేల మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**ప్రభాతవార్త ప్రతినిధి సిద్దిపేట:**

పర్యావరణాన్ని కాపాడడంలో భాగంగా సిద్దిపేటలో 10వేల మట్టి గణపతులను పంపిణీ చేస్తున్నామని అమర్నాథ్ అన్నదాన సేవా సమితి అధ్యక్షులు కొర్తివాడ లక్ష్మణ్ అన్నారు. పది సంవత్సరాల నుండి సిద్దిపేటలో మట్టి విగ్రహాలు ఉచితంగా పంపిణీచేస్తున్నామని, సిద్దిపేటను స్ఫూర్తిగా తీసుకుని గత సంవత్సరం జిహెచ్ఎంసి లో లక్ష మట్టి విగ్రహాలను పంపిణీ చేశారని గుర్తు చేశారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సమితి సభ్యులు మాట్లాడారు. రానున్న వినాయక చవితి సందర్భంగా సిద్దిపేట పట్టణంలో ఈ నెల 4 బుధవారం 10 వేల మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు. సిద్దిపేట పట్టణంలో వెంకటేశ్వర ఆలయం ఎదుట విగ్రహాలను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిలుగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎంపి రఘునందన్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణలు హాజరు కానునట్లు తెలిపారు.



మాట్లాడుతున్న సిఐ శ్రీనివాస్

## శాంతి భద్రతలు పాటించాలి : సిఐ

**దుబ్బాక, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ ఆదేశాల మేరకు సోమవారం అక్బర్‌పేటభూంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో భూంపల్లి ఎస్ఐ హరీష్ ఆధ్వర్యంలో పిఎస్ కమిటీ మీటింగ్‌ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా దుబ్బాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ హజరై మాట్లాడారు. గణపతి ఉత్సవ కమిటీలు ముందస్తుగా అనుమతి పొందాలని తెలిపారు. నిర్దిష్ట సమయంలో నిమర్జనం చేయాలని సూచించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాల వద్ద పెద్ద మొత్తంలో సౌండ్ పెట్టి ఇతరులకు ఇబ్బంది కలింగించేల ఉండద్దన్నారు. గణపతి ప్రారంభం నుండి నిమర్జనం అయ్యేంత వరకు ఉత్సవ కమిటీ శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకుని మెదులు కోవాలని సూచించారు. ఏ లాంటి శాంతిభద్రలకు విగాతం కల్పించి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నాగేశ్వర్ రావు, హరికృష్ణ, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### పద్మశాలి యువజన సంఘం అధ్యక్షునిగా ప్రేమ్‌కుమార్



ప్రేమ్‌కుమార్‌ను సన్మానిస్తున్న పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజారాం

**గజ్వేల్, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షునిగా పట్టణానికి చెందిన తలకొక్కుల ప్రేమ్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు దేవులపల్లి రాజారాం, మాజీ అధ్యక్షుడు తలకొక్కుల దుర్గాప్రసాద్, గాడిపల్లి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పద్మశాలి యువజన సంఘం సమావేశంలో యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా తలకొక్కుల ప్రేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా హనుమాండ్ల నాగరాజు, కోశాధికారిగా ప్రజ్ఞాపూర్‌కు చెందిన గుండు మల్లేశం, ఉపాధ్యక్షునిగా సబ్బని చంద్రమౌళితో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం పద్మశాలి యువజన సంఘం నూతన అధ్యక్షుడు తలకొక్కుల ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ పద్మశాలి సంఘం బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. పద్మశాలీలు అందరూ ఐక్యమత్యంతో ముందుకు వెళ్తే సాధించలేనిది ఏమీలేదన్నారు. రెండు పర్యాయాలు పద్మశాలి యువజన సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సంఘం అధ్యక్షులు, మాజీ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సీనియర్ నాయకులు తలకొక్కుల లక్ష్మణ్, బొల్లిబొత్తుల వాసుదేవ్, స్వర్గం రాజేశం, తుమ్మ శ్రీనివాస్, గుండు లక్ష్మణ్, గాడిపల్లి విజయ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

### ఓపెన్ ప్లాట్లు చదును చేసుకోవాలి : మున్సిపల్ చైర్‌పర్సన్



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజితవెంకన్న

**హుస్నాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** హుస్నాబాద్‌లో ఓపెన్ ప్లాట్లు కలిగిన యజమానులు వెంటనే వాటిని చదును చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఓపెన్ ప్లాట్లు ఉన్న యజమానులకు వెంటనే ప్లాట్లు చదును చేయాలని లేనిపక్షంలో మున్సిపల్ యాక్టు ప్రకారం చర్యలు తీసుకుంటామని నోటీసులు జారీ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్, వైస్ చైర్మెన్ అయిలేని అనిత శ్రీనివాస్‌రెడ్డితో పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## వాసవీ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

**హుస్నాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం రోజున హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో అన్నదన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ నెల అమావాస్య రోజున అన్నదానం చేస్తే మంచి జరుగుతందనే నమ్మకంతో ప్రతీ అమావాస్య రోజున ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నీరుమల్ల రవిందర్, సాంబమూర్తి, కిరణ్‌కుమార్, గౌరిశెట్టి కిరణ్‌కుమార్, రాంబాబు, రమేష్, చంద్రశేఖర్, శ్రీనివాస్, శివప్రసాద్, హరీష్, నాగరాజు, రమేష్ తదితరులు ఉన్నారు.



షబ్బీర్‌అలీకి పుష్పగుచ్చం అందజేస్తున్న నర్సారెడ్డి, నరేందర్‌రెడ్డి తదితరులు

## గజ్వేల్ అభివృద్ధికి సహకారం అందిస్తా

**-ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ**

**గజ్వేల్, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త):** గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్‌తో పాటు మార్కెట్ పాలకవర్గం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి తాను తప్పకుండా హాజరవుతానని తెలిపారు. కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తన్న పంట రుణమాఫీ, ఆరు గ్యారంటీలతో పాటు ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ అడ్డాగా నిరూపించాలని కార్యకర్తలను కోరారు. కష్టపడే ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత గౌరవం ఉంటుందని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేయాలన్నారు. గజ్వేల్ అభివృద్ధిలో అందరం భాగస్వాములమవుతామని, అవసరమైతే సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తంజుముల్ మజీద్ కమిటీ చైర్మన్ మతీన్, ఏఎంసి డైరెక్టర్లు ఉప్పల శ్రీనివాస్‌గుప్త, హరినాథ్‌గుప్త, మహంకాళి శ్రీనివాస్‌గుప్త, అక్కారం యాదగిరి, డాక్టర్ వహీద్, రామాగౌడ్, వెంకటస్వామి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, సుభాష్‌చంద్రబోస్, సమీర్, జహీర్, గాడిపల్లి శ్రీనివాస్, ఎక్బాల్, శివారెడ్డి, బలరాం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### సామాజిక హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా రమణాకర్

**గజ్వేల్, సెప్టెంబర్ 2(ప్రభాతవార్త):** సామాజిక హక్కుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో గజ్వేల్ పట్టణానికి చెందిన కాస్తుల రమణాకర్‌ను సిద్దిపేట జిల్లా అధ్యక్షునిగా సోమవారం సాహసం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పారం ప్రకాశం నియమించారు. ఈ సందర్భంగా రమణాకర్ మాట్లాడుతూ సామాజిక హక్కుల కోసం నిలబడేందుకు నాకు ఈ అవకాశం కల్పించినందుకు సాహసం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పారం ప్రకాశంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో సామాజిక హక్కుల కోసం మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని, జిల్లా పరిధిలో ఎక్కడ సామాజిక హక్కులను కాలరాస్తారో అక్కడ ప్రజల వైపు సాహసం ఉంటుందని తెలిపారు.

## మల్లిఖార్జున స్వామి దేవాలయంలో రుద్రాభిషేకం

**కొమురవెల్లి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** కొమురవెల్లి మల్లిఖార్జున స్వామి దేవస్థానంలో సోమవారం శ్రావనమాసం ఆఖరి సోమరవారం సందర్భంగా లోక కళ్యాణార్థం పూర్వ సాంప్రదాయ ప్రకారం సహస్ర బిలాంవర్చన ఏకాదశ రుద్రాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లిఖార్జున్, అర్చకులు ఆంజనేయుల సారయ్య, పర్యవేక్షకులు సురేందర్, శ్రీరాములుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

### భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి**

**గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త):** గత రెండు మూడు రోజుల నుండి భారీ వర్షాలు పడుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి సూచించారు. సోమవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. ప్రజ్ఞాపూర్ ఊర చెరువును పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరికి ఏ సమస్య వచ్చినా మున్సిపల్ సిబ్బందికి తెలియజేయాలన్నారు. వాతావరణ శాఖ సూచన ప్రకారం మరో రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అక్కడక్కడ డ్రైనేజీలను వ్యక్తిగతంగా శుభ్రపర్చుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు ఇంట్లో వేడి నీటిని తాగి వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య, కౌన్సిలర్లు బబ్బూరి రజితగౌడ్, ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, కూరాకుల శ్రీనివాస్, ఏఈ శ్రీధర్‌రెడ్డి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీందర్, రెవెన్యూ అధికారి కృష్ణ, నీటిపారుదల శాఖ అధికారులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజ్ఞాపూర్‌లో ఊర చెరువును పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

**కొల్చారం, సెప్టెంబర్2 ప్రభాతవార్త:** అవకాశవాద రాజకీయాలు చేస్తూ పదవుల కోసం పార్టీలు మారినోళ్లు చాలా మాట్లాడుతారని, తిన్నంటి వాసాలు లెక్క పెట్టెటోళ్లకు కాలమే సమాధానం చెప్తుందని, కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసినోళ్లను కాల గర్భంలో కలిపేసి పాతాళంలోకి తొక్కుతామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకులు సోమన్నగారి లక్ష్మీ రవీందర్‌రెడ్డి, మహిళా విభాగం జిల్లా నాయకురాలు సుహాసినిరెడ్డి, మండల అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్, యువత విభాగం నియోజకవర్గ నాయకులు సుధీర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సావిత్రిరెడ్డిలు అన్నారు. సోమవారం కొల్చారం మండలంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను పార్టీ మండల అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిన్నఘనపూర్, రాంపూర్ గ్రామాల్లో వైఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నేతలు ఘనగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు తరతరాలు గుర్తి పెట్టుకొనేలా చిరస్థాయిగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఒడల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్, కాంగ్రెస్ పార్టీ నేతలు మైనోద్దీన్, మహేశ్వర్‌రెడ్డి, దేవన్నగారి శేఖర్, యెల్లుగారి శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి, మాజీ సర్పంచి శ్రీశైలం, బదె నాయక్, గోవర్ధన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, ఆగంగౌడ్, నాగయ్య, అశోక్, గుల్ల కిష్టయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నర్సాపూర్‌లో...**



వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

**నర్సాపూర్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** రైతు బాంధవుడు, పేదల పెన్నిధి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మెదక్‌జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ఆర్ 15వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని చిల్డ్రన్ పార్కులోగల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు సోమన్నగారి రవిందర్‌రెడ్డి, చిలుముల సుహాసినిరెడ్డి, మాజీ జడ్‌పిటీసి శ్రీనివాస్‌గుప్త, కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు మల్లేషం,, నాయకులు సుధీర్‌రెడ్డి, మోహన్‌దాస్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## వైఎస్ఆర్, ముత్యంరెడ్డిలకు ఘన నివాళులు



వైఎస్ఆర్, ముత్యంరెడ్డి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న దృశ్యం

**దుబ్బాక, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** పట్టణపరిధిలోని సిఎస్ఆర్ క్యాంప్ కార్యాలయంలో, అక్బర్‌పేటభూంపల్లిలోని పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్, మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డిల వర్ధంతి సందర్భంగా సోమవారం వారి చిత్రపటాలకు పూలమాల వేసిన కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లాఉపాధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కొంగరి రవి, నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రాజిరెడ్డి, దుబ్బాక బ్లాక్ అధ్యక్షుడు పాతూరి వెంకటస్వామిగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు అక్కపల్లి బాల్ నర్సాగౌడ్, ఉపాధ్యక్షుడు ముత్తంగి భూమయ్య, నాయకులు కలసి ఘనంగా నివాళుర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే తమ లక్ష్యంగా పనిచేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జనరల్ సెక్రటరి మంద శ్రీనివాస్, సీనియర్ నాయకులు మట్ట కిషన్ రెడ్డి, సందిరి బాలకిషన్, అనంతుల రాజు, శ్రీరాం నరేంధర్, ఆకుల భరత్, మాజీ సర్పంచులు గడిల్ల జనార్దన్ రెడ్డి, మధు, గుండా శంకర్, కాంగ్రెస్ నాయకులు ప్రతాప్, బాల గౌడ్, పాతూరి శ్రీనివాస్ గౌడ్, దయాకర్ రెడ్డి, బొమ్మెర శ్రీధర్ గుప్త, సిద్దిని రాజమల్లు, కూతురి సుమలత, వెంకటలక్ష్మి, తదితర నాయకులు పాల్గొన్నారు.

**కొమురవెల్లిలో...**



వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడిరాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్, కాయితి శ్రీనాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సానాది భాస్కర్, ఆర్గనైజన్ రవి, విజేందర్, కనకయ్య, పిఏసిఎస్ ఛైర్మన్ మేరుగు కృష్ణ, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

**ములుగులో...**

**ములుగు, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త):** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతిని ములుగు మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ సలీం, యూత్ కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, చింతకింది రాజుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్సింలు, రంగ సత్యనారాయణగౌడ్, నర్సింహారెడ్డి, చాకలి రాజు, బుడిగె సంజీవులు, మహేష్, తూర్పింటి రాజు, ఎండి.నదీమ్ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



కెనాల్ కాల్వ తెగిపోవడంతో పొలాల్లోకి పారుతున్న వరద నీరు

## తెగిన కాల్వ.. పొలాల్లోకి వరద నీరు

**పుల్కల్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** గత రెండు, మూడు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాలతో మండలంలోని సింగూరు ప్రాజెక్టులోకి 2 టీఎంసిల వరద నీరు చేరుకుంది. ప్రాజెక్టులోని వరద నీరు చేరుకోవడంతో పాటు మండలంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో ప్రాజెక్టు ఎడమ కాలువ తెగిపోయింది. ప్రాజెక్టు ఎగువ కాలువ తెగిపోవడంతో మండలంలోని ఇసోజిపేట గ్రామ శివారులో సాగవుతున్న వరి పొలాల్లోకి వరద నీరు చేరుకుంది. శివనోళ్ల శ్రీనివాస్ వరి పొలం పూర్తిగా వరద నీటిలో మునిగిపోయింది. గత ఏడాది సైతం ఎడమ కాలువ ఇలాగే తెగిపోవడంతో రైతులు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురయ్యారు.

## చెరువులను పరిశీలించిన అధికారులు



ఏస్గి శివారులో చెరువును పరిశీలిస్తున్న అధికారుల

**నాగల్‌గిద్ద, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** భారీవర్షాల నేపద్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. మండల పరిధిలోని ఏస్గి, ఔదత్‌పూర్ గ్రామాల శివారులో ప్రవహిస్తున్న చెరువులను రెవెన్యూ ఆర్ఐ హన్మంత్‌రెడ్డి, ఇరిగేషన్ ఏఈ ప్రకాశ్‌గౌడ్ పరిశీలించారు. మండల వ్యాప్తంగా 62.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందన్నారు. వర్షాలతో ఏవైనా సమస్యలువస్తే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని వారు సూచించారు.

## కళకళలాడుతున్న చెరువులు-పరిశీలించిన ఎంపిడిఓ

**నాగల్‌గిద్ద, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు, చెరువులు కళకళలాడుతున్నాయి. మండల పరిధిలోని గౌడ్‌గామ జన్‌వాడ, శాపూర్, కారాముంగి గ్రామాల శివారులో ప్రవహిస్తున్న చెరువులను ఎంపిడి కవలాస్ రాజశేఖర్ సోమవారం పరిశీలించి మండల ప్రజలకు పలు సూచనలు చేశారు. ప్రజలు పారుతున్న కాలువలు, చెరువల వద్దకు వెళ్లకూడదని సూచించారు. అత్యవసరమైతే కాని ప్రజలు తగ గడపలు దాటవద్దని, విద్యుత్ స్థంభాలు, చెట్ల వద్ద ఉండకూడదని రాజశేఖర్ కవలాస్ సూచించారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

**నాగల్‌గిద్ద, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సాయిలు సూచించారు. ప్రజలు అత్యవసరమైతేకాని ఇంటి గడప దాటవద్దన్నారు. విద్యుత్ స్థంబాలు, చెట్ల వద్ద నిల్చోవదన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండకుండా తాత్కాలికంగా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అత్యవసరమైతే అధికారులు సమాచారం అందించాలని ఎస్ఐ సాయిలు సూచించారు.

## యువకులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**



ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న యువకులు

**రామచంద్రాపురం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** యువత అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ప్రతి యువకుడు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. భారతీనగర్ డివిజన్ పరిధిలోని బర్డ్స్ సొసైటీ కాలనీలో నిరంజన్‌రావు ఆధ్వర్యంలో భారతీనగర్ డివిజన్ యువజన సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరు కాగా యువకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ యువకులు రాజకీయల్లోకి రావాలని ఆహ్వానించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు గిరి, మాజీ ఎంపిటిసి సభ్యులు తూర్పు శ్రీనివాస్, నాయకులు కొల్లూరి శ్రీనివాస్, సుమన్, కె ఎల్లయ్య, నరేందర్, అశోక్, రామారావు, రాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించండి :

**కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి**

**రామచంద్రాపురం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి అధికారులకు ఆదేశించారు. సోమవారం డివిజన్ వార్డ్ కార్యాలయంలో అధికారులలో ఆమె సమావేశం అయ్యారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు నేరుగా, ఆన్‌లైన్‌లో పేర్కొన్న సమస్యలను అధికారులు పరిష్కరించాలన్నారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున కాలనీల్లో రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా మాన్సూన్ బృందంతో తగు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రీన్ వేస్ట్‌కి సంబంధించిన సమస్యలు అధికంగా ఉన్నాయని శానిటరీ ఫీల్డ్ అధికారి కార్పొరేటర్ దృష్టికి తేగా రాంకీ సూపర్‌వైజర్‌తో వాహనాలు ఏర్పాటు చేసి గ్రీన్ వేస్ట్ క్లియర్ చేయాని సూచించారు. పాడుపడిన ఇండ్లలో ప్రజలు నివాసం ఉండకూడదని, తాత్కాలికంగా ప్రత్యామ్నాయం చేసుకోవాలని, అత్యవసరమైతే కాని ఇండ్ల బయటకు ప్రజలు వెళ్లకూడదన్నారు. వార్డు కార్యాలయానికి రోజువారిగా వచ్చిన సమస్యలను పరిశీలించి పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో వార్డు ఏఓ రమేష్ కుమార్, వార్డు ఇంజీనర్ చంద్రశేఖర్, శానిటరీ సూపర్‌వైజర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



అధికారులకు సూచనలు చేస్తున్న కార్పొరేటర్ సింధు

# మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వంటేరు నరేందర్‌రెడ్డి

**గజ్వేల్, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త):**

గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ప్రభుత్వం ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా జగదేవ్‌పూర్ మండలం గొల్లపల్లికి చెందిన వంటేరు నరేందర్‌రెడ్డిని, వైస్ చైర్మన్‌గా రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి గజ్వేల్ పట్టణానికి చెందిన సర్దార్‌ఖాన్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వారితోపాటు డైరెక్టర్లుగా బెల్దె నర్సింలు గౌడ్, సముద్రాల హరినాథ్, మహ్మద్ అబ్దుల్‌వాహిద్, బూర్గుపల్లి కరుణాకర్‌రెడ్డి, బుడిగె యాదయ్య, పి. శ్రీనివాస్‌గౌడ్, భానుప్రియ, పల్ల రామాగౌడ్, చిల సాగరం వెంకటస్వామి, వెల్దండ నర్సింహారెడ్డి, ఉప్పల శ్రీనివాస్, మహంకాళి శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ జేజల వెంకట్‌గౌడ్‌తోపాటు గజ్వేల్ వ్యవసాయ శాఖ ఏడీ బాబునాయక్, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి తదితరులను డైరెక్టర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సా రెడ్డి గజ్వేల్ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సా రెడ్డిలకు ఎల్లవేళలా రుణపడిఉంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం పని చేస్తామని, వ్యవసాయ మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లను, పాలకవర్గాన్ని తూంకుంట నర్సా రెడ్డి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్‌చంద్రబోస్, రాంచంద్రాచారి, అంజాగౌడ్, కన్నాయాదవ్, జకీర్, బిక్షపతి, శ్రావణ్ కుమార్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.



ఎఎంసి పాలకవర్గానికి నియామకపత్రం అందజేస్తున్న తూంకుంట నర్సా రెడ్డి



ఉపాధ్యాయురాలు వీరమణికి అవార్డును అందజేస్తున్న ఎంపి రఘునందన్‌రావు

## ఉత్తమ ఉపాధ్యాయురాలిగా వీరమణి

**కంగ్టి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న వీరమణి తెలుగు ఉపాధ్యాయురాలిగా పని చేస్తుంది. ఆదివారం సంగారెడ్డిలో టీపీయుఎస్ సంఘం ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ప్రశంస ప్రతాన్ని ఇచ్చి సన్మానం చేసి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైందన్నారు. విద్యార్థులకు ఉన్నత చదవులు అందించి వారికి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని అన్నారు. అవార్డు గ్రహిత మాట్లాడుతూ తమపై మరింత బాధ్యతలు పెరిగాయని అలాగే విద్యార్థులకు చదువులో ముందంజలో ఉండేలా తనవంతు కృషి చేస్తానని అన్నారు. పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయురాలు అభినందనలు తెలిపారు.

## ఘనంగా మహారుద్ర యాగం ముగింపు పూజలు

**నారాయణఖేడ్ టౌన్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** పట్టణంలోని కాశీనాథ్ మందిరంలో శ్రావణ మాసం ఆఖరి సోమవారాన్ని పురష్కరించుకుని మహారుద్ర యాగం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, వైస్ చైర్మన దారం శంకర్‌లు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న సుధాకర్‌రెడ్డి, ఆనంద్ స్వరూప్ శెట్కార్, దారం శంకర్‌లను ఆలయ కమిటి బాధ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ హన్మండ్లు, ఆలయ పురోహితులు గురురాజు శర్మ, కౌన్సిలర్లు వివేకానంద, రాజేష్ చౌహాన్, నర్సింలు, రామకృష్ణ, హనుమంతు, నాయకులు ముదిరాజ్ శంకర్, సాయి సేట్, ప్రభురాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాశీ విశ్వేశ్వరుడి ఆలయంలో అమావాస్య పూజలు

**చౌటకూరు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** సోమవారం పొలాల అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీఅన్నపూర్ణ కాశీవిశ్వేశ్వర దేవాలయాన్ని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాన్ని రంగురంగు పూలతో అందంగా అలంకరించారు. అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహిం చారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో మాణిక్‌రెడ్డి, ఉడుగు కృష్ణ, మహేష్, నరసింహగౌడ్ పాల్గొన్నారు.

## బైక్ దొంగల అరెస్టు.. 25 బైకులు స్వాధీనం



పోలీసుల అదుపులో దొంగిలించిన బైకులతో దొంగలు

**జహీరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనాలు తస్కరిస్తున్న ముగ్గురు వ్యక్తులను సోమవారం జహీరాబాద్ పోలీసులు అరెస్టు చేసి 25 బైకులను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి ఎస్ఐ ఎం కాశీనాథ్ కథనం ప్రకారం... ఈ నెల 2న ఉదయం 6 గంటల ప్రాంతంలో పట్టణ ఎస్ తన సిబ్బందితో కలిసి పట్టణంలోని పరంపర స్వీట్ హౌజ్ ముందు మేయిన్ రోడ్డుపై వాహనాలను తనిఖీ చేస్తుండగా జహీరాబాద్ వైపు నుంచి హైద్రాబాద్ వైపు ముగ్గురు వ్యక్తులు మచ్కూరి వినోద్ కుమార్ (19), మహమ్మద్ జుబేర్ ((20), మహమ్మద్ షఫీ (20)లు వేరు వేరుగా మూడు మోటార్ సైకిల్‌లపై వెళుతుండగా అనుమానం వచ్చి వాహనాలను తనిఖీ చేయగా వాహనాలకు సంబంధించి పత్రాలును చూపలేకపోయారన్నారు. ముగ్గురిని తమదైన శైలిలో విచారించగా గత ఆరు మాసాల నుంచి సంగారెడ్డి, సదాశివపేట, జహీరాబాద్ పట్టణాల్లో 25 వాహనాలు, జహీరాబాద్‌లో ఒక ఆటోలను దొంగలించామని, వాటిని అమ్ముకునేందుకు దాచిపెట్టామని స్థలాన్ని వివరించగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని 25 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. దొంగలించిన వాహనాల విలువ 15లక్షల వరకు ఉంటాయన్నారు. ముగ్గురిని అరెస్టు చేశామన్నారు. వాహనాలను రికవరీ చేయడంలో చాతుర్యం ప్రదర్శించిన టౌన్ ఎస్ఐ, పోలీసు సిబ్బందిని డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**పాపన్నపేట, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** చికిత్స అందుకుంటూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మినూపర్‌లో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథన ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కర్రోళ్ల శ్రీశైలం (52) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడన్నారు. గత నెల 24న పొలంలో పురుగుల మందు స్ప్రే చేశాడన్నారు. పంటకు పురుగుల మందును పిచికారి చేస్తూ సృహతప్పి పడిపోయాడన్నారు. కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ ఆదివారం సాయంత్రం కానరాని లోకాలకు చేరిపోయాడన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ వివరించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**నంగునూరు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎన్‌హెచ్‌ఎం ప్రోగ్రాం జిల్లా ఆఫీసర్ డాక్టర్ ఆనంద్ అన్నారు. సోమవారం రోజున నంగునూరు మండలంలోని పాలకూరు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహాన్ని వారు సందర్శించారు. వారు మాట్లాడుతూ ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాల వల్ల విద్యార్థులకు సీజనల్ వ్యాదులు వచ్చే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్‌వో శ్రీనివాస్, రాజగోపాల్‌పేట వైద్యాధికారి సరితతో పాటు పాల్గొన్నారు.



రామచంద్రాపురంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి : ఎమ్మెల్యే

**రామచంద్రాపురం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం రామచంద్రాపురం పట్టణంలోని జ్యోతి నగర్ కాలనీలో భారీ వర్షాలతో వచ్చిన వరద నీటితో ఇంటి ప్రహరీగోడ కూలిపోవడాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో అత్యవసర రక్షణ బృంధాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైతే బృంధం సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టణంలో ఇల్లు కోల్పోయిన బాధితులను ఎమ్మెల్యే పరామర్శించి ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందచేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఐలేష్, ప్రమోద్, జిహెచ్ఎంసి డ్యూటీ కమిషనర్ సురేష్ పాల్గొన్నారు.

## బొడ్మట్‌పల్లి వీరభద్రాలయంలో ప్రత్యేక పూజలు,

**టేక్మాల్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :** శ్రావణమాస చివరివారాన్ని పురస్కరించుకొని సోమవారం టేక్మాల్ బొడ్మట్‌పల్లి శ్రీభద్రకాళీ సమేత వీరభద్రాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ అవరణంలో భజన భక్తులు అధిక సంఖ్యలో హాజరై భక్తీ గీతాలపానలతో భజన కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో ఆలయంలో శివనామాస్మరణతో మారుమ్రోగింది. పూజ కార్యక్రమాలకు హాజరై భక్తులందరికి అన్నధానం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఇందులో పూజరి వీరయ్య స్వామి, ఆలయ కమిటీ చైర్మెన్ బస్వరాజ్ పాటిల్, గ్రామస్తులు రాందాస్, శంకరప్ప పాటిల్ ,వినోద్ పాటిల్, రవిశంకర్, మహేష్‌రెడ్డి, అవినాష్, భూషణం, దాకయ్య, సంజీవ్‌రెడ్డిలతో పాటు తదితరులున్నారు.

## శ్రీభమ్రరాంబ మల్లికార్జున ఆలయంలో పూజలు

**సదాశివపేట, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో అమావాస్య, శ్రావణ మాసం ఆఖరి సోమవారాన్ని పురష్కరించుకుని సోమవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పులిమామిడి రాజు పాల్గొని భక్తులకు అన్నదాన వితరణ చేశారు. కార్యక్రమంలో తమ్మలపల్లి పృథ్వీరాజ్, కనిగిరి శంకర్, గంట శివయ్య, జి రాజు, పి వీరేశం, తోట చంద్రశేఖర్, సి అరవింద్, శ్రీనివాస్‌రెడ్డి, సంగమేశ్వర్, శ్రీశైలం, శంకరప్ప, పిఎంఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, రామన్న, అఖిల్, మునిపల్లి రమేష్, సోమశంకర్ పాల్గొన్నారు.

## శ్రీవాసవీ పరమేశ్వరి ఆలయంలో పత్రి సమాప్త పూజలు

**సదాశివపేట, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** శ్రావణ మాసం ఆఖరి రోజును పురష్కరించుకుని పట్టణంలోని శ్రీ వాసతి కన్యకా పరమేశ్వరి ఆలయంలో సోమవారం పత్రి సమాప్త పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఆలయంలో ప్రతి ఏడాది శ్రావణ మాసం చివరి రోజున ఆలయంలో పత్రి సమాప్త పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని అర్చకులు రాకేష్ పంతులు తెలిపారు. రాకేష్ పంతులు ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రి సమాప్త పూజల్లో పట్టణానికి చెందిన మహిళలు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటి ఆధ్వర్యంలో అందచేశారు.

## భక్తులతో కిటకిటలాడి వీరభద్రస్వామి ఆలయం

**అల్లాదుర్గం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీవీరభద్రేశ్వర దేవాలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణ మాసం ఆఖరి రోజు, పొలాల అమావాస్య కావడంతో ఆలయానికి పట్టణ ప్రజలతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రావణ మాసాన్ని పురష్కరించుకుని గత వారం రోజులుగా ఆలయంలో రౌండ్ ద క్లాక్‌గా భజనలు (సప్తహా) నిర్వహిస్తూ వచ్చారు. సోమవారం సప్తహా ముగింపును భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు.

## కేతకి ఆలయలో హుమ్నాబాద్ ఎమ్మెల్యే పూజలు

**ఝరాసంగం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని పొలాల అమావాస్యను పురష్కరించుకుని సోమవారం కర్ణాటకలోని హుమ్నాబాద్ ఎమ్మెల్యే సిద్దు పాటిల్ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే సిద్దు పాటిల్‌కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే సిద్దు పాటిల్‌కు ఆశీర్వచాలను చేసి తీర్థ ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. అమవాస్యను పురష్కరించుకుని ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమృతగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు స్వామి వారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ ఈఓ శశిధర్, ఎస్ఐ నరేష్‌లు తగు చర్యలు తీసుకున్నారు.



కేతకి ఆలయంలో హుమ్నాబాద్ ఎమ్మెల్యేకు
పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న భక్తులు



జిహెచ్ఎంసి కమిషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న కార్పొరేటర్

## డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**-జిహెచ్ఎంసి కమిషనర్‌కు కార్పొరేటర్ పుష్పవినతి**

**రామచంద్రాపురం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు నిధులు మంజూరు చేయాలని కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలికి సోమవారం వనతి పత్రం అందచేశారు. ఈ సందర్బంగా కార్పోరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ రామచంద్రాపురం డివిజన్‌లో పలు లోతట్టు ప్రాంతాల్లో సిసిరోడ్లు లేక మట్టిరోడ్లతో ప్రజలు నిత్యం నరకం అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. వినతి పత్రానికి కమిషనర్ సానుకూలంగా స్పందించారని, నిధుల మంజూరు చేస్తామని, డివిజన్‌లో అభివృద్ధి కొరకు ప్రభుత్వంతో మాట్లాడి పెద్ద ఎత్తున నిధులు మంజూరు అయ్యేలా చొరవ తీసుకుంటామని హామి చేసినట్లు కార్పోటర్ తెలిపారు. ఓ మారు కార్పోరేటర్ పేర్కొన్నారు.

## టిపిటిఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక

**కంది, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** టిపిటిఎఫ్ మండల కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పరిధిలోని కాశీపూర్‌లోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో మండల శాఖ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు వై.అశోక్‌కుమార్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగారం శ్రీనివాస్, అనుముల రాంచందర్, రాష్ట్ర కౌన్సిలర్లు కామ్రోద్దీన్, సంజీవయ్య, సోమశేఖర్, లక్ష్మయ్యయాదవ్, సునితాఖన్నా, జిల్లా ఉపాధ్యక్షులు విజయభాస్కర్‌లు హాజరయ్యారు. సర్వసభ్య సమావేశంలో మండలంలో పలు ఉపాధ్యాయ, పాఠశాలల సమస్యల గురించి చర్చించి తీర్మానాలు చేశారు. మండలంలో ఉపాధ్యాయులుగా సేవలు అందించి కానరాని లోకాలకు చేరిపోయిన ఉపాధ్యాయులు కిషోర్, కిష్టయ్య, సుదర్శన్‌లకు సంతాప తీర్మానం ప్రవేశపెట్టి మౌనం పాటించి నివాళులు అర్పించారు.

**కమిటీ నూతన కార్యవర్గం...**

మండల టిపిటిఎఫ్ అధ్యక్షుడిగా సిద్దేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా చంద్రమోహన్, ఉపాధ్యక్షులుగా భాస్కర్‌రెడ్డి, వసీం, సుమలత, కార్యదర్శులుగా శ్రీధర్, నళిని, మధు, వినీల, జిల్లా కౌన్సిలర్లుగా సుదర్శన్‌గౌడ్, యాదగిరి, బి నర్సింలు, ఎన్ నర్సింలు, ఆడిట్ కమిటి కన్వీనర్‌గా శ్రీనివాస్, ఆడిట్ కమిటి సభ్యులుగా శేఖర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ప్రయాణీకులను సురక్షితంగా గమ్యాలకు చేర్చాలి : డిఎం



ఆర్టీసి బస్సు డ్రైవర్లకు సూచనలు చేస్తున్న డిపో మేనేజర్ మల్లేశం

**నారాయణఖేడ్ టౌన్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున రోడ్డు దెబ్బతిని ఉంటాయని, అందుకు బస్సు డ్రైవర్‌లు జాగ్రత్తలు వహిస్తూ బస్సులను తోలుతూ ప్రయాణీకులను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా పోయేలా చూడాలని నారాయణఖేడ్ ఆర్టీసి డిపో మేనేజర్ మల్లేశం సూచించారు. సోమవారం పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా డిపో మేనేజర్ మల్లేశం, అసిస్టెంట్ మేనేజర్ నరసింహులు, పిఆర్ఓ పాండు, చౌరస్తా కంట్రోలర్ నెహ్రులు పాల్గొని బస్సు డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. రోడ్డు గుంతల మయంగా ఏర్పడే అవకాశాలు ఉంటాయని, అందుకు డ్రైవర్ల నిదానమే ప్రదానంగా బస్సులను నడపాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున డ్రైవర్లు వైఫర్‌లను విధిగా వినియోగించాలన్నారు. రోడ్డుకు అడ్డంగా 2 ఫీట్ల లోతులో వరద నీరు ఆగిఉంటే బస్సును ముందుకు పోనీయవద్దన్నారు. ఆర్టీసి సమస్యలు ఎమైనా ఉంటే 9959223170/ 97048856994లను సమాచారం అందించాలన్నారు.

## పద్మశాలీల ఆధ్వర్యంలో ఘనంగా గోపాల కాల్వ

**పాపన్నపేట, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** శ్రావణ మాసం ఆఖరి సోమవారం, పోలాల అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గోపాల కాల్వల(ఉట్టి కొట్టే) కార్యక్రమాన్ని భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ఈశ్వరాలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా లింగాభిషేకం నవగ్రహ పూజలు నిర్వహించి స్వామి వారికి నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పురవీధులగుండా గోపాల కాల్వల ఊరేగింపు నిర్వహించి ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని యువత కేరింతలు వేస్తుండగా భక్తి పారవశ్యంతో నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదాన వితరణ చేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు కొడపాక శివశంకర్, తూర్పు నగేష్, వల్లం దేశీ శ్రీనివాస్, మల్లేశం, టైలర్ కిష్టయ్య, రంగయ్య, తూర్పు రాములు, కల్లేటి యుగంధర్, కొడపాక దుర్గేష్, పల్లె లక్ష్మణ్, పల్లె సంగమేశ్వర్, పల్లె రాములు, పల్లె రాజు, పడిగే శ్రీకాంత్, పల్లె దుర్గాప్రసాద్, పల్లె సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జునస్వామి ఆలయంలో అమావాస్య పూజలు

**మునిపల్లి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** సదాశివపేట పట్టణంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో పొలాల అమావాస్య, శ్రావణ మాసం ఆఖరి సోమవారాన్ని పురష్కరించుకుని పదవ తరగతి మిత్ర బృంధం (1983-84 విద్యాసంవత్సరంలో 10వ తరగతిలో విద్యను అందుకున్న) సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా మిత్రులు సామూహికంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఏడాది శ్రావణ మాసంలో చివరి రోజైన అమావాస్యను పురష్కరించుకుని లోక కళ్యాణార్థం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, డిప్యూటీ తహసీల్దార్ వీరేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పులిమామిడి రాజు, శివరాజ్ పాటిల్, మిత్ర బృంధం సభ్యులు పృథ్వీరాజ్, గంట శివయ్య, శంకర్, వీరేశం, శ్రీశైలం, రవి, నందీశ్వర్, ప్రమోద్ కుమార్, సంగమేశ్వర్, శివకుమార్, చంద్రశేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని పురష్కరించుకుని రాచన్నస్వామి ఆలపించిన భక్తి గేయాలతో ఆలయం భక్తిపారవశ్యంగా మారింది.

## వైఎస్ఆర్‌కు ఘన నివాళులు

**రామచంద్రాపురం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్రానికి అందించిన సేవలు చిరస్మరణీమని కాంగ్రెస్ పార్టీ తెల్లాపూర్ మున్సిపల్ అధ్యక్షులు చిలకమర్రి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురష్కరించుకుని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్రానికి చేసిన సేవలు ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు వాజిద్, అరుణ్‌గౌడ్, బాబుగౌడ్, మురళి, శ్రీనివాస్‌రెడ్డి, మాధవరెడ్డి, జాషువా, శ్రీనివాస్, బాలరాజ్, మహేష్, లడ్డు, శ్రీను, తూర్పు శ్రీను, సురేష్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.



రాజశేఖర్‌రెడ్డికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు